RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 24 ఆదివారం సంపుటి : 28 సంచిక : 276

# మండపాలు చూపించండి మహాప్రభో..!



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 23) : మార్కాపురం పట్టణంలో ప్రధాన వీధుల వెంబడి ఆక్రమణల తొలగింపు కొనసాగుతూనే ఉంది. కాలేజీ రోడ్డు, కంభం రోడ్డులో ఆక్రమణల తొలగింపు పూర్తి అయిన తర్వాత, కొంత సమయం ఇచ్చి తిరిగి శనివారం రాజాజీ వీధిలో ఆక్రమణల తొలగింపు చేపట్టారు.దీనిని అధిక శాతం మంది ప్రజలు స్వాగతిస్తున్నారు. అయితే అధికారులు, అధికార పార్టీ నాయకుల మాటలకు లోబడి కొన్నిచోట్ల అత్యుత్సాహం చూపించినట్లు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.మొత్తం మీద ఆక్రమణల తొలగింపు మాత్రం చాలా మంచి చర్యగా ప్రజలు అభివర్ణిస్తున్నారు. అయితే పట్టణంలోని నాలుగు మాడ వీధులలో ఉన్న నాలుగు మండపాలు ఆక్రమణల తో కనుమరుగు అయ్యాయని, వాటిని కాస్తా బయట ప్రపంచానికి చూపించాలని ప్రజలు, మునిసిపల్ అధికారులను వేడుకుంటున్నారు. 2లో

## పశువుల కాపరి పై అటవీశాఖ అధికారి దాడి





### - ఆ అధికారి పై చర్యలు తీసుకోవాలని బాధితుల ధర్నా

అగ్ని న్యూస్ మార్కాపురం/పెద్దారవీడు(నవంబర్ 23): అటవీశాఖ అధికారి నాగరాజు తమపై దాడి చేశాడంటూ పశువుల కాపరులు ఆందోళన చేపట్టారు. పెద్దారవీడు మండలం గుండంచర్ల వాసులు శనివారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం సబ్ కలెక్టర్ కు విషయం వివరించి, నాగరాజు పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఇంతకు ఏమి జరిగింది అంటే..,పెద్దారవీడు మండలం గుండంచర్ల గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న అడవికి పశువులను మేతకు తీసుకువెళ్లిన పశువుల కాపరి పై అటవీ శాఖ అధికారి నాగరాజు దాడికి పాల్పడినట్లుగా పశువుల కాపర్లు ఆరోపించారు. అటవీ శాఖ అధికారులు విచక్షణ రహితంగా కొట్టడంతో పాటు కులం పేరు తో దూషించారని వారు ఆవేదన వ్యక్తం చేశాడు.తనకు గాయాలయ్యాయని గుండంచర్ల కు చెందిన పశువుల కాపరి వెంకటేశ్వర్లు తెలిపాడు. దీంతో స్థానికులు వెంకటేశ్వర్లు ను మార్కాపురం ప్రభుత్వా సుపత్రికి తీసుకుని వెళ్ళారు. మరో పశువుల కాపరి ఆహారం తింటున్న మమ్మల్ని పిలిచి అనవసరంగా చెప్పలేని విధంగా దూషించినట్లుగా వాపోయాడు. ఇది ఇలా ఉంటే నిబంధనలు ఉల్లంఘించి అటవీ ప్రాంతంలో వచ్చిన పశువుల కాపర్లను మందలించడంతో తమపై దాడికి యత్నించినట్లుగా అటవీశాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. ధర్నా చేపట్టిన వారిలో ఇండ్ల రామకృష్ణా రెడ్డి, సుబ్బరామిరెడ్డి,గాలి వెంకట రామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,గుండంచర్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తుముల దంపతులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 23): విజయవాడ లోని ఇంద్రకీలాద్రి పై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందచేశారు.

## ఎమ్మెల్యే కందుల ను సత్కరించిన పలకల తయారీ అసోసియేషన్ ప్రతినిధులు



అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 23): మార్కాపురం పలకల, మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ని శనివారం ఆయన స్వగృహంలో ఘనంగా సత్కరించారు. శాసనసభలో పలకల పరిశ్రమ గురించి, పలకల వినియోగం తగ్గడం, దానివలన పరిశ్రమ అంతరించి పోతున్నది అని మాట్లాడారు. సాక్షర సమితి లో,ఉచితంగా ఇచ్చే కిట్టు లో పలకలు కూడా చేర్చుకోవాలి అని ఎమ్మెల్యే కోరడం పట్ల పలకల పరిశ్రమ యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ని సత్కరించిన వారిలో స్లేట్ మర్చంట్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ బొంతల సుధీర్ కుమార్, బిజెపి ప్రకాశం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బొంతల కృష్ణ, స్లేట్ మర్చంట్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ పేరం ప్రసాద్, నారాయణం శ్రీనివాస్, మాడిశెట్టి శంకర్, పాదర్తి శ్రీనివాసరావు, మోదాల శ్రీనివాసులు ఉన్నారు.

## మండపాలు చూపించండి మహాప్రభో..!

**మొదటి పేజి తరువాయి**

రీడింగ్ రూమ్ సమీపంలో ఉన్న మంటపంమరీ ఆక్రమణల కు లోనైంది. అలాగే కమలా క్లాత్ షోరూం వద్ద ఉన్న మంటపం పరిస్థితి కూడా అలాగే ఉంది. మరి అధికారులు మండపాల వద్ద ఉన్న ఆక్రమణలు తొలగించి వాటిని ప్రజాబాహుళ్యం లోకి తీసుకొస్తారని ఆశిద్దాం!.







## చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 23): పట్టణంలో ఇటీవల ఆక్రమణలు తొలగించిన విషయం తెలిసిందే. బంకులను తీసివేయడం వల్ల చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. చిరు వ్యాపారులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ని కలిసి తమకు న్యాయం చేయాలని కోరారు.దీనిని గమనించి వారికి మరల బంకులు పెట్టుకునేందుకు అనువైన ప్రదేశాలను శాసనసభ్యులు కందులనారాయణరెడ్డి,సి ఐ సబ్బారావు,కమీషనర్ నారాయణరావుతో కలిసి పరిశీలించారు.

## అగ్ని ప్రమాద ప్రాంతాన్ని సందర్శించిన బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్, గిద్దలూరు (నవంబర్ 23): నంద్యాల నుంచి గిద్దలూరు వస్తున్న సమయము లో దిగువ మెట్ట గ్రామం లో జరిగిన అగ్ని ప్రమాద ప్రాంతం ను ఫైర్ సిబ్బంది తో కలసి అగ్ని ప్రమాదము ఆపడం లో ఫైర్ సిబ్బంది ఎంతో చాకచక్యంగా వ్యవహరించడం తో ఎంతో మంచి పరిణామము. ఈ ప్రమాద సమాచారం అందుకునవెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి రావడం ప్రమాదాన్ని నివారించడం జరిగింది. ఈ ప్రమాద సమాచారాన్ని గిద్దలూరు పట్టణబీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,యువ నాయకులు కె కృష్ణ అడిగి తెలుసుకొని మును ముందు ఇటువంటివి పునరావృతంకాకుండా చూడాలని కోరడం జరిగింది.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కోటగడ్డ సచివాలయంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 23): కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిలో భాగంగా ఇప్పటివరకు ఎన్ పి సీ ఐ మ్యాపింగ్ లో భాగముగా ఇండియన్ పోస్టల్ బ్యాంక్ నందు ఖాతా ఉండి ఆధార్ మ్యాప్ కాకుండా ఉన్న వారికి కోటగడ్డ వీధి సచివాలయం నందు పోస్టల్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో ప్రజలకు పోస్టల్ బ్యాంకు ఎకౌంటునకు ఆధార్ మ్యాప్ చేయడము, 18 సంవత్సరాల వయసు దాటిన వారికి పోస్టల్ బ్యాంకు నందు కొత్త అకౌంటు ఓపెన్ చేసీ యాక్టివేట్ చేసే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.అకౌంట్ ఓపెన్ చేసికొనుటకు గాను ఆధార్ కార్డు, పాన్ కార్డు లతో హాజరు కావాలనీ సచివాలయ సిబ్బంది వారి ద్వారా ఇంకను లబ్ధిదారుల యొక్క బ్యాంక్ ఖాతానకు ఆధార్ కార్డు నెంబర్ లింక్ కాకుండా ఉన్న ఎడల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మీ బ్యాంకు ఖాతాకు ఆధార్ నెంబర్ లింక్ ను అప్డేట్ చేయించుకోవాలని అధికారులు తెలిపారు.ఎన్ పి సీ ఐ మ్యాపింగ్ ద్వారా అప్డేట్ చేయించుకున్న ప్రజలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాల లబ్ధి మీ బ్యాంకు ఖాతా నెంబర్ నందు డైరెక్టుగా లబ్ధి చేకూరుటకు అవకాశం కలదని అధికారులు తెలిపారు.

## డిప్యూటీ సిఎం పవన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి



అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 23): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని, డా . కందుల గౌతమ్ నాగి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యాటకం, అటవీ,సైన్సు అండ్ టెక్నాలజీ శాఖలకు మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న పవన్ కళ్యాణ్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ప్రస్తుత బీజేపీ విప్ , శాసనసభ్యులు సి. ఆదినారాయణ రెడ్డి (మాజీ మంత్రి) తో కలిసి పవన్ కళ్యాణ్ ను కలిసినట్లు గౌతం తెలిపారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలు ప్రస్తుత పరిస్థితుల గురించి చర్చించామని అన్నారు. పశ్చిమ ప్రకాశం వెనుకబాటుతనం గురించి , వెలుగొండ ప్రాజెక్ట్ గురించి, పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా ఈ ప్రాంతానికి అత్యధిక నిధులు కేటాయించాలని , మార్కాపురం ప్రాంతాన్ని ఒకసారి సందర్శించాలని గౌతమ్ నాగి రెడ్డి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కోరారు.

## జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ను కలిసిన డాక్టర్ షేక్ ఇస్మాయిల్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 23):జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ను యర్రగొండపాలెం ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇస్మాయిల్కలెక్టర్ తో మాట్లాడుతూ ఎర్రగొండపాలెం పశ్చిమ ప్రాంతము ఎటువంటి అభివృద్ధి లేని ప్రాంతము ముఖ్యంగా బ్లడ్ బ్యాంకు లేకపోవటం వలన అత్యవసర సమయంలో బ్లడ్ కోసం వినుకొండ, మార్కాపురం కు వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మా సంస్థ తరపున చాలామందికి రక్తం అందించామని అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని చెప్పారు. అలాగే ఎర్రగొండపాలెం లో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. మరింత మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం వారు స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే ప్రాజెక్టు వర్క్ లను సిఫారసు చేయవలసిందిగా కోరారు. అలాగే సొసైటీ కార్యాలయానికి స్థలం ఏర్పాటు చేయమని కోరారు. అలాగే ముస్లిం మైనారిటీ జనాభా పాపులేషన్ ఎక్కువ కారణంగా ఖబరస్తాన్ స్థలం ఇబ్బందిగా ఉందని ప్రభుత్వం వారు మంజూరు చేయబోయే స్మశాన వాటిక స్థలాల సేకరణల ప్రక్రియలో భాగంగా యర్రగొండపాలెం ముస్లిం సామాజిక వర్గ ప్రజలకు స్థలం కేటాయించమని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇస్మాయిల్, షేక్ సత్తార్, షేక్ షరీఫ్, షేక్ చోటు, షేక్ ఖాసీం, షేక్ షరీఫ్, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## గోవుల మాఫియా పై ఉక్కుపాదం మోపిన నర సింహం



అగ్ని న్యూస్,కంభం (నవంబర్ 23): అమరావతి టు అనంతపురం జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి సువారు మూడు గంటల సమయంలో కంభం ఎస్సై నరసింహారావు విజయవాడ నుండి అనంతపురం కు గోవులను తరలిస్తున్న కంటైనర్ ను పట్టుకున్నారు. ఆ కంటైనర్ యజమానిపై కేసు నమోదు చేసి కంటైనర్ లోని గోవులను గోశాల కు తరలిస్తున్నామని కంభం ఎస్ఐ నరసింహారావు తెలిపారు. గోవులను పట్టుకున్న కంభం ఎస్సై నరసింహారావు కు హిందూ సంఘాలు అభినందనలు తెలిపాయి.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## మీటర్ రీడర్స్ సమస్యను పరిష్కరించండి




అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 23): విద్యుత్ సంస్థను నమ్ముకుని గత 15 సంవత్సరాలుగా మీటర్ రీడర్స్ గా పనిచేస్తున్న వారందరినీ, నూతనంగా ఏర్పడనున్న 13 సర్కిల్ కార్యాలయాలలో ఔట్సోర్సింగ్ సిబ్బంది గా నియమించాలని కోరుతూ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి శనివారం పట్టణానికి చెందిన మీటర్ రీడర్స్ వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి  స్పందిస్తూ మీటర్ రీడర్ల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కందుల ను కలిసిన వారిలో మీటర్ రీడర్ల జిల్లా ఉపాధ్యక్షుడు బొప్పరాజు నారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి సతీష్ కుమార్, బి మల్లయ్య, డి సుబ్రహ్మణ్యం, డివి రమేష్, ఎం చిరంజీవి, వి నాగార్జున,అంజిరెడ్డి, మహమ్మద్, ఉమర్, నాని తదితరులు ఉన్నారు.

## 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ




అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 23): పట్టణం లోని ప్రముఖ వైద్యులు డాక్టర్ దర్శి రామకృష్ణ శనివారం మార్కాపురం పూల సుబ్బయ్య కాలనీలోని మునిసిపల్ హై స్కూల్ 10 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్ కు సంబంధించిన మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా అందరూ మంచి మార్కులతో పాస్ కావాలని ఆకాంక్షించారు. 550 అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు మంచి బహుమతి ఇస్తానని ప్రకటించారు. డాక్టర్ దర్శి రామకృష్ణ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.ఎస్.ఎ.ఎల్.రవికుమార్ ధన్యవాదాలు తెలియజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తి వెంకటేశ్వర్లు, టీచర్లు కె.వి.రమణారెడ్డి, కె.వెంకటేశ్వరరావు, సుధాకర్, బాదుల్ల, శ్రీనివాసరెడ్డి, ఆదిలక్ష్మి, సువర్చలా రాణి, జయప్రకాష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



అగ్ని న్యూస్,ఒంగోలు (నవంబర్ 23):  బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు అధ్వర్యంలో  రూరల్ సర్కిల్ పరిధిలోని సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల్లోని వైన్ షాప్ యజమానులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఒంగోలు రూరల్ సర్కిల్ ఆఫీస్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ  బెల్ట్ షాపులు, ఎమ్మార్పీ రేట్లకు మించి మద్యం అమ్మకం , టైమింగ్స్, ఓపెన్ డ్రింకింగ్ తదితర అంశాల మీద స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. బెల్ట్ షాపులు ఉంటే దానికి సంబంధిత వైన్ షాపు ఓనర్ల పై  కేసులు బుక్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ప్రతి వైన్ షాపుకి కూడా సిసి కెమెరాలు పెట్టుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సీఐలు లీలా, సుకన్య, సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, అజయ్, ఏఎస్ఐలు వెంకటలక్ష్మి, రమేష్,  వైన్ షాప్ ఓనర్లు పాల్గొన్నారు.



## మోడీ విధానాల వల్లనే మహారాష్ట్రలో విజయం

- పట్టణ బిజెపి నాయకులు పోసాని

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 23): నరేంద్ర మోడీ విధానాలు, అభివృద్ధి వల్లనే మహారాష్ట్రలో  బిజెపి విజయం సాధించిందని మహారాష్ట్రలో పవన్ కళ్యాణ్ ప్రచారం ప్రభంజనం సృష్టించిందని, మరాఠీ ప్రజలు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి  జలక్ ఇచ్చారని, యర్రగొండపాలెం పట్టణ బిజెపి నాయకులు పోసాని శ్రీరాములు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మన ప్రియతమ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిందని,  మహారాష్ట్రలో బిజెపిని ఏకపక్షంగా గెలిపించిన మహారాష్ట్ర ప్రజలకి ధన్యవాదాలు తెలియజేశారు. బిజెపి భారీ విజయానికి కారణమైన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మహారాష్ట్రలో బిజెపి విజయం కోసం ప్రచారం చేసి ఆయా అసెంబ్లీ స్థానాలలో విజయ ఢంకా  మోగే విధంగా చేసిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం  కొణిదల పవన్ కళ్యాణ్ కు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  మాటలను మరాఠీ ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ కూటమికి జలక్ ఇచ్చారని తెలిపారు. మహారాష్ట్ర ప్రజలు ఈ దేశ అభివృద్ధిని సంక్షేమాన్ని కోరుకున్నారని అందుకు ఉదాహరణ ఈ మహారాష్ట్ర ఫలితాలని వారు తెలియజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

# వంద శాతం రికవరీలు ఉండాలి - ఎపిఎం రమేష్



అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 23): మహిళలకు ఇచ్చిన రుణాలు వంద శాతం రికవరీలు ఉండాలి అని వెలుగు ఎపిఎం రమేష్ స్పష్టం చేశారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల సమైక్యహౌ వార్షిక మహాసభ సర్వసభ సమావేశం మండల సమైక్య అధ్యక్షురాలు సుభాషిణిహౌఅధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సర్వసభ్యహౌ మండల సమైక్య అమలు, చెల్లింపులు, ఆదాయం సాధించిన విజయాలు రాబోవు సంవత్సరానికి ప్రణాళికలు తయారు చేశారు. ఈ సందర్భంగా వెలుగు ఏపిఎం పి. రమేష్ బాబు మాట్లాడుతూ వ్యక్తిగత ఆదాయాన్ని పెంచుకోవాలని, తీసుకున్న ప్రతి లోను బ్యాంకు గ్రామ సంఘం అప్పులను అభివృద్ధికి వినియోగించాలని, ప్రభుత్వం మహిళలకు ప్రోత్సహం ఇస్తుందన్నారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తెలియజేశారు. గ్రూపు లోను తీసుకొని, శ్రీనిధి లోను తీసుకొని కట్టకుండా ఉన్న వారి దగ్గరకు వెళ్లి పొదుపు సంఘాల వారికీ విఏఓలు వారికీ చెప్పి లోన్లు కట్టించి నూతన లోన్లు కావాలంటే మంజూరు చేస్తామని సరిగ్గా కట్టని పొదుపు సంఘాలకు మొండి ఖాతాలు పొదుపు సంఘాల మహిళలకు మరల లోను ఇవ్వాలంటే కష్టం గా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సుభాషిణి,ఎల్ సి నాగభూషణం, వెలుగు సీసీ షేక్ వలి, కార్యదర్శి రంగరత్తమ్మ,కోశాధికారి మేరి సలోని, వివో లు ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 23): రెడ్డి సంక్షేమ సేవా సంఘం 12 వ కార్తీక వనమహెూత్సవ కార్యక్రమం సందర్భంగా సంజు మానసిక వికలాంగుల కేంద్రంలో రెడ్డి సంక్షేమ సేవా సంఘం నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఆశ్రమంలో ఉన్నమానసిక వికలాంగులందరికీ బియ్యం నిత్యవసరాలతో పాటు వారి సమస్యలకు మందులు, దుప్పట్లను అందజేశారు. అనంతరం ఆశ్రమంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. కార్యక్రమంలో అధ్యక్షులు బిజ్జం రమణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, చెంచు రెడ్డి, ఒంగోలు మూర్తి రెడ్డి , బోగోలు వెంకట సుబ్బారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి లతో పాటు స్థానిక సభ్యులు పాల్గొన్నారు.



# సి యం చంద్రబాబు తో ఎమ్మెల్యే దామచర్ల భేటీ



అగ్ని న్యూస్,ఒంగోలు (నవంబర్ 23): నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు కలిసి చర్చించారు. ఈ మేరకు శుక్రవారం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం అసెంబ్లీ ఆవరణలోని సీఎం ఛాంబర్ లో చంద్రబాబుతో వారిద్దరు సమావేశమయ్యారు. నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలపై అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు గురించి ప్రధానంగా చర్చించారు.

# గ్రామ వ్యవసాయ సహాయకులకు పని ఒత్తిడి తగ్గేలా చూడాలి



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 23): జిల్లా గ్రామ వ్యవసాయ సహాయకులు సంఘం తరుపున క్షేత్రస్థాయి పడుతున్న ఇబ్బందులు పని ఒత్తిడి పని భారం ఇతర శాఖ పరమైన పనులు వలన ఇబ్బందుల గురించి చెప్పడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి సానుకూలంగా స్పందించి ఈ సమస్య లపై కలెక్టర్ కు చెప్పి వివరించి మీకు ఇతర శాఖ పరమైన పనుల నుంచి సడలింపు ఇప్పించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఎన్ జి ఈ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు సుబ్బయ్య ను కలిసి వారికి గ్రామ వ్యవసాయ సహాయకులు పని ఒత్తిడి గురించి ఐ ఆర్, పి ఆర్ సి గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బి.వెంకట సుబ్బయ్య, జిల్లా అధ్యక్షులు జక్కి గణేష్ సాగర్, కార్యదర్శి సి హెచ్ వెంకటేష్, జిలాని, సుబ్బారావ్, సత్తార్, సుధాకర్, సుమంత్, గంగయ్య, అజారుద్దీన్, తదితరులు గ్రామ వ్యవసాయకులు పాల్గొన్నారు.






# అభివృద్ధి పక్షం నిలిచిన మహారాష్ట్ర ప్రజలు

## – బీజేపీ నాయకులు డాక్టర్. ఏలూరి

(అగ్ని ప్రతినిధి, విజయవాడ)మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించడం పట్ల ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడిన ఆయన ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. మహారాష్ట్ర ప్రజలు అభివృద్ధిని గెలిపించుకున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి నినాదాన్ని ప్రజలు అర్థం చేసుకొని ఆ దిశగా అధికారం కట్టబెట్టారన్నారు. కాంగ్రెస్ చేసిన దుష్ప్రచారాన్ని ప్రజలు ఎవ్వరు నమ్మకపోవడం హర్షించదగ్గ విషయం అని చెప్పారు.. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బిజెపి ప్రభుత్వం మీద అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.. కాగా మహారాష్ట్రలో భారీ విజయం సాధించిన సందర్భంగా ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, జాతీయ ఇన్చార్జి, కేంద్ర మంత్రి ఉపేంద్ర యాదవ్ తదితరులకు డాక్టర్ ఏలూరి అభినందనలు తెలిపారు. అలాగే తెలుగు రాష్ట్రాల నుంచి బిజెపి విజయాన్ని కాంక్షించి ప్రచారంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. అలాగే బీజేపీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎన్నికల ఇన్చార్జులు.. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాధవ్ తదితరులకు అభినందనలు తెలియజేస్తున్నట్టు ఏలూరి వెల్లడించారు.

# మార్కాపురం లో వన్ వే కు శ్రీకారం



## – ట్రాఫిక్ దృష్ట్యా పలు మార్గాల్లో వన్ వే...

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 23): పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం సప్తగిరి వై జంక్షన్ వద్ద వన్-వే కు శ్రీకారం చుట్టారు. సప్తగిరి వై జంక్షన్ వద్ద నుండి కంభం సెంటర్ వరకు వెళ్ళు వాహనాలు విశ్వేశ్వర హాలు, రాధాకృష్ణ థియేటర్, జువ్వి చెట్టు, శివాలయం అర్చ్, రథం బజారు నుండి అమ్మవారి శాల మీదుగా అప్సర సెంటర్ వద్ద మెయిన్ రోడ్ లో కలిసి కంభం సెంటర్ కు చేరుకోవాలనీ, అంతేకాక నాయుడు బజార్ నందు షాప్ యజమానులు, ప్రజలు రథం బజార్ నుండి వెళ్ళాలని తెలిపారు. అలాగే అరవింద్ ఘోష్ స్ట్రీట్ నుండి వచ్చు వాహన దారులు కుడా రథం బజార్ నందు ఎదురు వెళ్ళకుండా అమ్మవారి శాల వీది నుండి అప్షర సెంటర్ ద్వార మెయిన్ రోడ్ నందు కలిసి వెళ్ళాలని తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి ఎదురుగా వాహనాలు నడప కుండా పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు, మునిసిపల్ కమిషనర్ నారాయణ రావు లు శనివారం ట్రాఫిక్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు.



## వ్యాస రచన పోటీలలో వాసవి విద్యార్థుల ప్రతిభ




అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 23): స్థానిక వాసవి విద్యా నికేతన్ విద్యార్థులు శ్రీ సత్యసాయి సేవా సమితి వారు ,శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబరిచారు. వాసవి విద్యార్థులకు 8 బహుమతులు వరించాయి. స్థానిక ఎన్. ఎస్ నగర్లోని సత్యసాయి మందిరం లో శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలలో విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. 'అలాగే" గ్రంథాలయ వారోత్సవాలలో కూడా వాసవి విద్యానికేతన్ విద్యార్థులు వ్యాస రచన, పాటలు, వకృత్వ, చిత్రలేఖనం మొదలైన పోటీలలో పాల్గొని మొత్తం 15 బహుమతులు సాధించారు. ఎక్కడ ఎటువంటి పోటీలలో పాల్గొన్న అన్నిట్లో ముందుండి బహుమతులు సాధిస్తున్న విద్యార్థులను ప్రిన్సిపల్ డైరెక్టర్ కే.రంగయ్య, ఏవో. కె.రంజిత్ కుమార్ అభినందించారు.

## ఎన్ సి సి ఆధ్వర్యంలో వేస్ట్ మేనేజ్మెంట్ పైన అవగాహన ర్యాలీ




అగ్ని న్యూస్,కొమరోలు (నవంబర్ 23):ఒంగోలు 34 ఆంధ్ర బెటాలియన్ కమాండర్ మోహన్ సాబ్, లెఫ్టినెంట్ కమాండర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎన్ సి సి డే సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొమరోలు ఎన్ సి సి ఆఫీసర్ కదిరెపోగు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ నుండి ఆంజనేయ స్వామి టెంపుల్ వరకు వెళ్లి మానవహారం నిర్వహించి పర్యావరణం పరిరక్షణ, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి,వివరించడం జరిగింది. అదేవిధంగా మనకు పనికిరాని వ్యర్థాలను అన్నీ ఒకేచోట పడవేయకుండా, తడి చెత్త, పొడి చెత్త, పనికిరాని ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వస్తువులు వేరుచేసి ఎలక్ట్రానిక్ వస్తువులను ప్లాస్టిక్ వస్తువులను అమ్మటం వలన పునర్వినియోగమునకు పనికొస్తాయని ఎన్ సి సి ఆఫీసర్ కదిరెపోగు విజయ్ కుమార్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్ర కాశయ్య, గణిత ఉపాధ్యాయులు అశ్వని కుమార్, బయోలాజికల్ సైన్స్ టీచర్ విశ్వరూపం,రికార్డ్ అసిస్టెంట్ సాంబశివరావు, ఎన్ సి డి క్యాడేట్స్,విద్యార్థులు పాల్గొన్నారు




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)